# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

● కలెక్టర్ ఎస్.వెంకట్రావ్


వైద్యశాఖ సూపర్‌వైజర్లతో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకట్రావ్

సూర్యాపేట, డిసెంబర్ 14 : వైద్య ఆరోగ్య శాఖలో పని చేస్తున్న సిబ్బంది తమకు అప్పగించిన విధులను క్షేత్రస్థాయిలో బాధ్యతతో నిర్వహించాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అధికారులను హెచ్చరించారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఆరోగ్య శాఖ సూపర్‌వైజర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. సూపర్‌వైజర్లు ముందస్తు ప్రణాళిక, సందర్శన వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఆరోగ్య సేవలు ప్రజలకు అందేట్లు అవగాహన కల్పించాలని చెప్పారు. సూపర్‌వైజర్లు గర్భిణులకు సాధారణ కాన్పులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు పెంచేలా కృషి చేయాలని చెప్పారు. డిప్యూటేషన్‌పై పని చేస్తున్న సిబ్బంది వివరాలు వెంటనే అందించాలని ఆదేశించారు. సమావేశానికి గైర్హాజరైన వారిపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటాచలం, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ నిరంజన్, డాక్టర్ నాజ్యా, డాక్టర్ కళ్యాణ్, డాక్టర్ సాహితీ పాల్గొన్నారు.

## నర్సరీ పరిశీలన


వెలిశాలలో నర్సరీని పరిశీలిస్తున్న మండల స్పెషల్ అధికారి మాధవరెడ్డి

తిరుమలగిరి, డిసెంబర్ 14 : మండలంలోని వెలిశాల గ్రామ పంచాయతీలో గల నర్సరీని గురువారం మండల స్పెషల్ అధికారి మాధవరెడ్డి పరిశీలించారు. అలాగే గ్రామ పంచాయతీ రికార్డులు, అంగన్‌వాడీ సెంటర్, జడ్పీహెచ్‌ఎస్‌లో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఆయన వెంట ఎంపీఓ మారయ్య, కార్యదర్శి భీమ్లా, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## మట్టపల్లి దుకాణాలకు వేలం వాయిదా

మఠంపల్లి, డిసెంబర్ 13 : మండలంలోని మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో తలనీలాల సేకరణ, కొబ్బరి కాయలు, పూలు అమ్ముకొను హక్కుకు నిర్వహించే బహిరంగ వేలం పాట వాయిదా పడినట్లు ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ సిరికొండ నవీన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. డిపాజిట్‌దారులు సరైన పాట పాడనందున వేలం వాయిదా వేసినట్లు వెల్లడించారు. త్వరలో వేలం నిర్వహించే తేదీని ప్రకటిస్తామని పేర్కొన్నారు.


చీరెలు, దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఫాస్టర్ ప్రభుదాస్

## చీరెలు, దుప్పట్ల పంపిణీ

బొడ్రాయిబజార్, డిసెంబర్ 14 : జిల్లా కేంద్రంలోని సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ ఆవరణలో కీ.శే.ఎలిజబెత్ ప్రభుదాస్ జ్ఞాపకార్థం 400 మంది వితంతువులు, వృద్ధులకు తెలంగాణ బాప్టిస్ట్ కన్వెన్షన్ ఉపాధ్యక్షుడు, పాస్టర్ డాక్టర్ ఎం.ప్రభుదాస్ గురువారం చీరెలు, దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా క్రిస్టియన్ మైనార్టీ నాయకుడు పూర్ణ శశికాంత్, బాప్టిస్ట్ చర్చి పెద్దలు, స్త్రీ సమాజం అధ్యక్షురాలు పెద్దపంగు కవితారావి పాల్గొన్నారు.

## ఆలయాల సందర్శన


విద్యార్థులకు యోగానంద అలయ విశిష్టతను వివరిస్తున్న అర్చకుడు

అర్వపల్లి, డిసెంబర్ 14 : ఉండ్రుగొండలోని స్వామి నారాయణ గురుకుల్ ఇంటర్నేషనల్ స్కూల్ 1, 2, 3 తరగతుల విద్యార్థులు గురువారం మండల పరిధిలోని తిమ్మాపురంలో గల సూర్య దేవాలయం, అర్వపల్లి యోగానంద లక్ష్మీనర్సింహస్వామి దేవాలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా దేవాలయాల విశిష్టతను విద్యార్థులకు అర్చకులు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 16న అయోధ్య రాముడి అక్షింతల కలశాల శోభాయాత్ర

బొడ్రాయిబజార్, డిసెంబర్ 14 : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వేదాంత భజన మందిరం నుంచి ఈ నెల 16న సాయంత్రం 4 గంటలకు అయోధ్య రాముడి అక్షింతల కలశాల శోభాయాత్ర నిర్వహిస్తున్నట్లు అయోధ్య తీర్థ క్షేత్ర జిల్లా సంయోజకుడు పర్వతం శ్రీధర్‌కుమార్, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు తోట గణేశ్ తెలిపారు. ఈ మేరకు గురువారం స్థానిక భగవద్గీత మందిరంలో అక్షింతల కలశాలకు పూజలు నిర్వహించి మాట్లాడారు. పుర వీధుల్లో నిర్వహించే శోభాయాత్రలో పాల్గొనాలని కోరారు.

## 'చేనేత పరిశ్రమ పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి'

మోత్కూరు, డిసెంబర్ 14 : ప్రభుత్వం చేనేత పరిశ్రమ పరిరక్షణకు చర్యలు చేపట్టాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాశికంటి లక్ష్మీనర్సయ్య అన్నారు. మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో గురువారం విలేకరులతో మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన చేనేత మిత్ర, చేనేత చేయూత, చేనేత బీమా పథకాలను కొనసాగిస్తూ చేనేత సహకార వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. రాష్ట్రంలో చేనేత సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, చేనేత సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించి సంఘాల ద్వారా చేనేత కార్మికులకు పని కల్పించాలని కోరారు. అలాగే సంఘాల్లో ఉత్పత్తి చేసిన బట్టలను టెస్కో కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కోశాధికారి పోచం కన్నయ్య పాల్గొన్నారు.


**ప్రకటన**

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **నేలకొండపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **బానోతు వెంకటేష్, వయస్సు** : 26సం॥ లు, తండ్రి : (లేట్) బాలాజీ, **నివాసం** : ఇ.నెం. 2-78, గోల్‌తండ గ్రామం, అనంతగిరి మండలం, సూర్యాపేట జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 7రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి :**

నల్లగొండ జిల్లా, రిజిస్ట్రారు వారి అజ్మాయిషికి లోబడి కోదాడ సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయాధికారి పరిధిలో యున్న సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం, కొత్తగోల్‌తండ గ్రామపంచాయతీ పరిధిలో గ్రామకంఠంలో చేరియుండి, అనంతగిరి రెవిన్యూ లిమిట్సులో ఇంటి నెం. 2-148, Assessment No. 264,**డాక్యుమెంట్ నెంబర్ : 5919/2023**, దాఖలా RCC SFT 396 దాఖలా ఇల్లు, కరెంటు వగైరా వసతులతో సహా 187 చ॥గ॥లకు సరియైన 156.332 ల స్థిరాస్తినకు హద్దులు : **ఉత్తరం** : అమీనాబాద్ - వసంతాపురం ప్రధాన రహదారి, **దక్షిణము** : అజ్మీరా మస్రు, బర్త : రాంకోటి ఇల్లు, **తూర్పు** : బాణోతు బాలాజీ తండ్రి : రాములు ఇల్లు, **పడమర** : గ్రామపంచాయతీ రోడ్డు.

**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం., సెల్ : 9848022542


## ప్రభుత్వ కళాశాల గ్రంథాలయానికి పుస్తకాలు బహూకరణ

హుజూర్‌నగర్, డిసెంబర్ 14 : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రంథాలయానికి 'ఫుడ్ ఫర్ థాట్' అనే స్వచ్ఛంద సంస్థ గురువారం రూ.50 వేల విలువైన పుస్తకాలను బహూకరించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు మల్లిరెడ్డి భీమార్జునరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు పుస్తకాలు చదువడం ద్వారా విద్యా సంబంధమైన విషయాలను నేర్చుకోవడమే కాక వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ నిర్వాహకురాలు మాధవీశర్మ, కావేరి, లైబ్రేరియన్ నాగరాజు పాల్గొన్నారు.

## ఫిజియోథెరపీ శిక్షణ


విద్యార్థులకు ఫిజియోథెరపీ చేస్తున్న డాక్టర్ కృష్ణ

నూతనకల్, డిసెంబర్ 14 : ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో సర్వశిక్ష అభియాన్ ఆధ్వర్యంలో గురువారం ఫిజియోథెరపీ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫిజియోథెరపీ డాక్టర్ కృష్ణ ప్రత్యేక అవసరాల పిల్లలకు సెల్‌బ్రల్ పాల్సీ ఎక్స్‌ర్‌సైజ్‌లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. 15 మంది దివ్యాంగ విద్యార్థులను పరిశీలించి ఎక్స్‌ర్‌సైజ్‌లను నేర్పించారు. కార్యక్రమంలో ఎంఈఓ రాములునాయక్, హెచ్‌ఎం విద్యాసాగర్, ఐఈఆర్పీ అప్పారావు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 22న మండల సర్వసభ్య సమావేశం

అర్వపల్లి, డిసెంబర్ 14 : ఈ నెల 22న జాజిరెడ్డిగూడెం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఉదయం 11 గంటలకు ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీఓ ఉమేశ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశంలో ఎంపీపీ మన్నె రేణుకాలక్ష్మీనర్సయ్యయాదవ్, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ పాల్గొననున్నట్లు వెల్లడించారు.

## 17న గునగంటి విజ్ఞాన కేంద్రం ప్రారంభం

అర్వపల్లి, డిసెంబర్ 14 : కామ్రేడ్ గునగంటి సత్యనారాయణ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు, కుమార్తె అన్వేష్, సమత నూతనకల్ మండల కేంద్రంలో నిర్మించిన విజ్ఞాన కేంద్రాన్ని ఈ నెల 17న ప్రారంభించనున్నట్లు ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పోలెబోయిన కిరణ్ తెలిపారు. గురువారం జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా నాయకులు కడారి సైదులు, వేముల గణేశ్, ఏర్పుల గంగయ్య పాల్గొన్నారు.


పడిపూజ మహోత్సవాన్ని నిర్వహిస్తున్న మాలధారులు

## ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

బొడ్రాయిబజార్, డిసెంబర్ 14 : జిల్లా కేంద్రంలోని విద్యానగర్‌లో గల రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో బుధవారం రాత్రి అయ్యప్పస్వామి మహా పడిపూజ మహోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. దేవాలయ ధర్మకర్తల నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో వినాయకుడు, అయ్యప్ప, సుబ్రహ్మణ్య స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. తంత్రి శ్రీ విద్యా పండితులు, కేరళ శాంతి కుసుమ ప్రదీప్‌కుమార్‌చే అయ్యప్పస్వామికి మహా పడిపూజ, పంచామృత అభిషేకాలు జరిపించారు. అంతకు ముందు దేవాలయ ఆవరణలో అగ్ని గుండాల కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు రెంటాల సతీశ్‌శర్మ పాల్గొన్నారు.


సెమీ క్రిస్మస్ వేడుకలో పాల్గొన్న క్రైస్తవులు

## సెమీ క్రిస్మస్ వేడుకలు

కోదాడ రూరల్, డిసెంబర్ 14 : పట్టణ పరిధి కోమరబండ శివారు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో బుధవారం రాత్రి పాస్టర్ సైమన్ ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న అతిథులు ఏసు బోధనలను వివరించారు. కార్యక్రమంలో కలపాల ప్రకాశ్, డాక్టర్ బీఆర్ అబ్రహం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పంది తిరుపయ్య, పీసీఎం నాయకులు ఎం.ముత్యాలు, మహేశ్, బాలు, పీటర్, రాము పాల్గొన్నారు.

## బడి బయటి పిల్లల సర్వే

నూతనకల్, డిసెంబర్ 14 : బడి బయట ఉన్న పిల్లల వివరాల సేకరణకు మండలంలోని విద్యాశాఖ సర్వే నిర్వహిస్తున్నట్లు పెదనెమిల క్లస్టర్ సీఆర్పీ కనకం రవీందర్ తెలిపారు. గురువారం మండలంలోని పెదనెమిల గ్రామంలో ఇంటింటికీ తిరిగి బడి బయట ఉన్న వారి పిల్లల వివరాలు సేకరించి ప్రబంద్ పోర్టల్‌లో నమోదు చేస్తున్నట్లు వెల్లడించారు. బడీడు పిల్లలను బడిలో చేర్పించేలా సర్వే నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.


**గ్రామ పంచాయతీ కార్యాలయం, నెమ్మికల్**
**ఆత్మకూర్ (యస్) మం॥, సూర్యాపేట జిల్లా**

**ప్రకటన**

ప్రకటన నెం.**02/గ్రా.పం.నెమ్మికల్/2023**

గ్రామ పంచాయతీ నెమ్మికల్ వారిచే 2023-2024 సం॥లో పశువుల, గొర్రెల, మేకల సంత నిర్వహించు బహిరంగ వేలం పాట తేది:21.12.2023 గురువారం రోజున ఉ॥గం॥10.30 ని॥లకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించబడును.

**టెండర్ కం., బహిరంగ వేలము ఈ క్రింది నిబంధనలతో నిర్వహించబడును.**

1. వేలములో పాల్గొనువారు గ్రామ పంచాయతీకి ఎలాంటి బాకీదారులై ఉండరాదు. అథారిటీ తీసుకున్నవారు ఎలాంటి బాకీ ఉండరాదు. ఇతర గ్రామస్తులు పాటపాడువారు, వారి గ్రామ పంచాయతీకి ఎలాంటి బాకీ లేనట్లుగా ధృవీకరణ పత్రము సమర్పించవలెను.
2. వేలములో పాల్గొనువారు తేది:15.12.2023 నుంచి 20.12.2023 బుధవారం సా॥గం॥5-00 వరకు పశువుల, గొర్రెల, మేకల సంతకు రూ.5,00,000/-లు డిపాజిట్లుగా స్టేటు బ్యాంకు నుండి డి.డి. స్వీకరించవలెను. డి.డిలు పంచాయతీ సెక్రటరీ నెమ్మికల్ గారి పేరు మీదుగా ఉండాలి. పాటదారు యొక్క ఫోటోలు ఆధార్‌కార్డు మరియు సాల్వెన్సీ సర్టిఫికెట్ పొందిన వారు మాత్రమే వేలములో పాల్గొనుటకు అర్హులు.
3. కాంట్రాక్టు కాలపరిమితి తేది:31.12.2023 నుండి 30.12.2024
4. పశువుల సంత పాటలో పాల్గొనువారు 2023 సం॥లో తహశీల్దారు నుండి పొందిన రూ.5,00,000/- సాల్వెన్సీ సర్టిఫికెట్‌ను గ్రామ పంచాయతీ కార్యాలయములో ఒరిజినల్ దాఖల చేయవలెను. సాల్వెన్సీలో పేరు గల వ్యక్తులే పాటలో పాల్గొనుటకు అర్హులు.
5. కౌలుదారుడు పాట పాడిన నాడే అగ్రిమెంట్ వ్రాసి ఇచ్చి మొత్తం కౌలును 1/3 ధనమును వెంటనే గ్రామ పంచాయతీ యందు చలానా ద్వారా ఒరిజినల్ చలానాను గ్రామ పంచాయతీకి సమర్పించవలెను. తేది:31.12.2023 లోపల కౌలును రిజిస్ట్రేషన్ చేయించవలెను. లేనిచో కౌలు రద్దు చేయబడును. డిపాజిట్ రద్దు చేయబడును.
6. కౌలు ధనం మొత్తంనకు తాను తన స్థిరాస్తి అనగా వ్యవసాయ భూమి లేదా ఇల్లు గ్రామ పంచాయతీ నెమ్మికల్ వారికి ఆస్వాధీన తాకట్టు దస్తావేజు వ్రాయించి తన స్వంత ఖర్చుతో సబ్ రిజిస్ట్రార్ సూర్యాపేటలో రిజిస్ట్రేషన్ చేయించి అట్టి తాకట్టు పెట్టి ఉందని పత్రముతో సహా దిగువ అధికారి గారికి అందజేసి, గుత్త నిర్వహణ అనుమతి పత్రము పొందవలెను. 1/3 డబ్బు పోను మిగిలిన డబ్బు 9 సమాన కిస్తుల వరకు అంతమగును. ప్రతి కిస్తు 5వ తారీఖు వరకుచెల్లించనిచో నోటీసు ఇవ్వకనే ఈ కాంట్రాక్టు మిగతా కాలానికి రద్దు పరచి తిరిగి వేలము వేయబడును. దీనికి అయ్యే ఖర్చు అదే గుత్తేదారు నుండి వసూలు చేయబడును.
7. రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించాలి, గుత్తేదారు 9 బ్యాంకు చెక్కులను గ్రామ పంచాయతీకి సమర్పించాలి.
8. ప్రతి నెల కిస్తు గుత్తేదారు 5వ తారీఖులోపు ఎస్.టి.ఓలో జమచేసి చలాను కార్యదర్శికి సమర్పించాలి. సమర్పించని యెడల గ్రామ పంచాయతీచే సంత రహదారి వసూలు చేయబడును లేదా రద్దు పరచబడును.
9. సంతకు వచ్చే పశువులు ఒక్కంటికి రూ.170/-లు, మేక లేక గొర్రె ఒక్కంటికి రూ.150/-లు ఇరువైపుల రహదారి ఫీజు చెల్లించాలి.

సం/-
**ఎ.హరిక్రిష్ణ**
పంచాయతీ కార్యదర్శి, నెమ్మికల్
సెల్: 8074179252

సం/-
**గంపల సతీష్ (దావీద్) సర్పంచ్**
మరియు వార్డు సభ్యులు, నెమ్మికల్
సెల్: 9951504746